

క్యాంపెయిన్‌ను ప్రారంభించిన ప్రొ. సంజయ్‌శర్మ, చిత్రంలో వర్సిటీ ఉన్నతాధికారులు, విద్యార్థులు

హెచ్‌సీయూలో 'హర్ ఘర్ తిరంగా' ఊరేగింపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్‌సీయూ విద్యార్థులు, ఆచార్యులు మంగళవారం జాతీయ జెండాలను చేతబూని వర్సిటీ ప్రాంగణమంతటా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ బీజేరావు మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగ ప్రచార కార్యక్రమం ఆగస్టు 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. జాతీయ జెండాను ఎగురవేసి, అధికారిక వెబ్‌సైట్ 'హర్‌ఘర్ తిరంగా'లో వారి సెల్ఫీలను అప్‌లోడ్ చేసి ఈ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని విద్యార్థులకు, ఆచార్యులకు సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సంజయ్ శర్మ, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో వైద్యులతో కిమ్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు

తుల్స్..ప్రో ప్రక్రియతో ఆధునిక చికిత్స

- **ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రోస్టేట్ పెరుగుదలకు చెక్**

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రోస్టేట్ పెరుగుదల సమస్యలకు ట్రాన్స్ యూరేథ్రల్ అల్ట్రాసౌండ్ అబ్లేషన్ ప్రోస్టేట్ (తుల్స్.ప్రో) వంటి అత్యాధునిక పద్ధతితో చెక్ పెట్టవచ్చని కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. కిమ్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు, యూరాలజిస్ట్, యూరో-ఆంకాలజిస్ట్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ లిఖితేశ్వర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ వై.ఎం.ప్రశాంత్‌లతో కలిసి ఆయన వివరించారు. ఇది విప్లవాత్మకమైన ఎంఆర్ఐ మార్గదర్శకత్వం కలిగిన అల్ట్రాసౌండ్ ఆధారిత చికిత్స విధానమని అన్నారు. ఈ చికిత్స ద్వారా ఎటువంటి కోతలు, కుట్లు అవసరం లేకుండా ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. భారతదేశంలోనే కాకుండా మొత్తం ఆగ్నేయాసియాలో ఇదే మొట్ట మొదటిగా నిలిచిందన్నారు. తుల్స్- ప్రో ముఖ్యంగా వృద్ధ రోగులకు, మధుమేహం లేదా రక్తపోటు ఉన్నవారికి, శస్త్రచికిత్స ప్రమాదం ఎక్కువగా ఉండే వారికి అత్యంత అనుకూలమైన చికిత్స అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మున్నా, డాక్టర్ కె.వి.ఆర్. ప్రసాద్, డాక్టర్ నీల్ నరేంద్ర త్రివేది తదితరులు హాజరయ్యారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ఎమ్మెల్యే

రాయదుర్గం, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి వంటి వసతులు కల్పిస్తున్నామన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోనే శేరిలింగంపల్లిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

బొల్లార్డ్స్‌తో ఇబ్బందులు

- **అవసరం లేకున్నా ఏర్పాటు చేశారు: వాహనదారులు**
- **ప్రమాదాలు జరుగుతున్నందునే అంటున్న ట్రాఫిక్ అధికారులు**

హైటెక్‌సిటీ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): అపార్టుమెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ పేరుతో రోడ్డుకు అడ్డంగా బొల్లార్డ్స్‌ను అమర్చారు. నిత్యం వేలాది వాహనాలు వెళ్లే రోడ్డులో అడ్డంగా బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నేషనల్ ఇన్వెస్టిగేటింగ్ ఏజన్సీ (ఎన్ఐఏ) కార్యాలయం నుంచి పర్వత్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో విష్ణు విస్తారా అనే అపార్టుమెంట్ ఉంది. అందులో నివసించే వారి సౌకర్యార్థం యూటర్న్ తీసుకునేందుకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పర్వత్‌నగర్ సిగ్నల్ నుంచి ఎన్ఐఏ వైపు వెళ్లే మార్గంలోనూ వీటిని ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అవసరం లేకున్నా..

అవసరం లేకున్నా ఇరు వైపులా బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంతో వలన రోడ్డు కుంచించుకుపోయింది. దీంతో సాయంత్రం వేళ వాహనదారులు ఆ మార్గంలో వెళ్లాలంటే సాహసమేనని పలువురు అంటున్నారు. అవసరానికి మించి బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంపై వాహనదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. బొల్లార్డ్స్ తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. అయితే అపార్టుమెంట్‌లో నివసించే శ్రీధర్ మాట్లాడుతూ.. తాము అడిగితే ట్రాఫిక్ పోలీసులు బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారన్నారు. ఈ మార్గంలో వాహనదారులు అతివేగంగా రావడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయన్నారు. వాహనదారులకు సైతం ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



విష్ణు విస్తారా అపార్టుమెంట్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బొల్లార్డ్స్

పరిశీలించిన తర్వాతే ఏర్పాటు చేశాం

విష్ణు విస్తారా అపార్టుమెంట్ వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకే బొల్లార్డ్స్ ఏర్పాటు చేశాం. అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అపార్టుమెంట్ వాసులు జాయింట్ సీపీని కలిశారు. ఆయన పరిశీలించిన తర్వాతే వాటిని ఏర్పాటు చేశాం. ప్రస్తుతం ఎక్కడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం లేదు.

- సత్యనారాయణగౌడ్, మాదాపూర్ ట్రాఫిక్ సీఐ

సౌజన్యకు 'రాష్ట్ర రతన్' అవార్డు



రాష్ట్ర రతన్ అవార్డు అందుకుంటున్న మాదాల సౌజన్య

హైదర్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మాదాల సౌజన్య ఆ సంస్థకు చెందిన ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర రతన్ అవార్డుకు ఎంపికయ్యారు. హరియాణాలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును సినీనటులు మీనాక్షి శేషాద్రి, మందాకిని చేతుల మీదుగా సౌజన్య అందుకున్నారు. 2047 నాటికి భారత్‌ను అవినీతి రహిత దేశంగా మార్చేందుకు యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు కృషి చేస్తున్నట్లు సౌజన్య తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన సౌజన్య అవార్డు అందుకోవడంపై స్థానికులు అభినందనలు తెలిపారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం

కూకట్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న లోకసభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామికమని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ స్వామి, నాయకులు వినీత్, రాహుల్‌సింగ్‌లు అన్నారు. ఈ మేరకు మంగళవారం కూకట్‌పల్లి బస్టాప్ సమీపంలోని ప్రధాన రోడ్డులో ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు భాస్కర్, సునీల్‌యాదవ్ పాల్గొన్నారు.



సోమవారం రాత్రి జరిపిన తవ్వకాలు

పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్‌కు ప్రమాదమేమీ లేదు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు12 (ఆంధ్రజ్యోతి): మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణం కోసం పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే కింది భాగంలో తవ్వకాలు జరుగుతున్నాయని, ఈ తవ్వకాలతో పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్‌కు ప్రమాదమేమీ లేదని హెచ్ఎండీఏ తన 'ఎక్స్' ఖాతాలో మంగళవారం రాత్రి ప్రకటించింది. స్కైవాక్ నిర్మాణం కోసం పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వేలోని 13, 14 పిల్లర్ నంబర్ల మధ్య సోమవారం రాత్రి నుంచి తవ్వకాలు జరుగుతున్నాయి. పిల్లర్ వద్ద లోతుగా తవ్వడంతో ఫ్లైఓవర్‌కు ప్రమాదముందంటూ సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంజనీర్ల పర్యవేక్షణలోనే పిల్లర్‌కు 2.5మీటర్ల వెడల్పు, లోతుతో తవ్వుతున్నామని హెచ్ఎండీఏ పేర్కొంది.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా: ఎమ్మెల్యే

కూకట్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లిలోని ఇందిరానగర్‌కు చెందిన కురుమయ్య ఇటీవల బైక్‌పై వెళ్తూ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే, ఇటీవల జర్నలిస్ట్ రంజిత్ తండ్రి మృతి చెందగా వారి కుటుంబాన్ని మహబూబ్‌నగర్‌కు వెళ్లి పరామర్శించారు.



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న బండి రమేశ్

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అంజనేయనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నలుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోపాల్‌చౌదరి, నాగరాజు, సలీం, సోను, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

- **కొండాపూర్ డీఈ శ్యామ్‌కుమార్**

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డీఈ శ్యామ్ కుమార్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఏడీఈ మాణిక్యాలు, కేపీహెచ్‌బీ, బాలజీనగర్ ఏఈలతో కలిసి డీఈ మంగళవారం నేతాజీపార్కు పరిసర ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. తరచుగా ఫీజ్ పోతున్న వాటిని గుర్తించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక వినియోగదారులతో మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు.

పరిశుభ్రతతోనే నులిపురుగులు దూరం

- **మూసాపేట పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య**



చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న మూసాపేట పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య

కూకట్‌పల్లి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతతోనే నులిపురుగులను దూరం చేయొచ్చని మూసాపేట పీహెచ్‌సీ వైద్యురాలు సంధ్య అన్నారు. మూసాపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల్లో ఎదుగుదలకు అవరోధంగా నిలిచే నులిపురుగుల నివారణకు అందరూ సహకరించాలని కోరారు. 19ఏళ్ల లోపు ఉన్న వారందరూ తప్పనిసరిగా నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఏదైని కారణంచే మాత్రలు వేసుకొని వారికి ఈ నెల 18న మరోసారి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. నులిపురుగుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డా. సంధ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



క్యాంపెయిన్‌ను ప్రారంభించిన ప్రొ. సంజయ్‌శర్మ, చిత్రంలో వర్సిటీ ఉన్నతాధికారులు, విద్యార్థులు

హెచ్‌సీయూలో 'హర్ ఘర్ తిరంగా' ఊరేగింపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్‌సీయూ విద్యార్థులు, ఆచార్యులు మంగళవారం జాతీయ జెండాలను చేతబూని వర్సిటీ ప్రాంగణమంతటా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ బీజేరావు మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమం ఆగస్టు 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. జాతీయ జెండాను ఎగురవేసి, అధికారిక వెబ్‌సైట్ 'హర్‌ఘర్ తిరంగా'లో వారి సెల్ఫీలను అప్‌లోడ్ చేసి ఈ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని విద్యార్థులకు, ఆచార్యులకు సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సంజయ్ శర్మ, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో వైద్యులతో కిమ్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు

'తుల్సా.. ప్రో' ప్రక్రియతో ఆధునిక చికిత్స

- ప్రొస్టేట్ క్యాన్సర్, ప్రొస్టేట్ పెరుగుదలకు చెక్

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రొస్టేట్ క్యాన్సర్, ప్రొస్టేట్ పెరుగుదల సమస్యలకు టాన్స్ యూరేథ్రల్ అల్ట్రాసౌండ్ అబ్లేషన్ ప్రొస్టేట్ (తుల్సా. ప్రో) వంటి అత్యాధునిక పద్ధతితో చెక్ పెట్టవచ్చని కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. కిమ్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు, యూరాలజిస్ట్, యూరో-ఆంకాలజిస్ట్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ లిఖితేశ్వర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ వై.ఎం.ప్రశాంత్‌లతో కలిసి ఆయన వివరించారు. ఇది విప్లవాత్మకమైన ఎంఆర్‌ఐ మార్గదర్శకత్వం కలిగిన అల్ట్రాసౌండ్ ఆధారిత చికిత్స విధానమని అన్నారు. ఈ చికిత్స ద్వారా ఎటువంటి కోతలు, కుట్లు అవసరం లేకుండా ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. భారతదేశంలోనే కాకుండా మొత్తం ఆగ్నేయాసియాలో ఇదే మొట్ట మొదటిగా నిలిచిందన్నారు. తుల్సా- ప్రో ముఖ్యంగా వృద్ధ రోగులకు, మధుమేహం లేదా రక్తపోటు ఉన్నవారికి, శస్త్రచికిత్స ప్రమాదం ఎక్కువగా ఉండే వారికి అత్యంత అనుకూలమైన చికిత్స అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మున్నా, డాక్టర్ కె.వి.ఆర్. ప్రసాద్, డాక్టర్ నీల్ నరేంద్ర త్రివేది తదితరులు హాజరయ్యారు.

'పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్‌కు ప్రమాదం లేదు'

హైదరాబాద్ సిటీ, ఆగస్టు12 (ఆంధ్రజ్యోతి): మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణం కోసం పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే కింది భాగంలో తవ్వకాలు జరుగుతున్నాయని, ఈ తవ్వకాలతో పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్‌కు ప్రమాదమేమీ లేదని హెచ్ఎండీఏ తన 'ఎక్స్' ఖాతాలో మంగళవారం రాత్రి ప్రకటించింది. స్కైవాక్ నిర్మాణం కోసం పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వేలోని 13, 14 పిల్లర్ నంబర్ల మధ్య సోమవారం రాత్రి నుంచి తవ్వకాలు జరుగుతున్నాయి. పిల్లర్ వద్ద లోతుగా తవ్వడంతో ఫ్లైఓవర్‌కు ప్రమాదముందంటూ సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంజనీర్ల పర్యవేక్షణలోనే పిల్లర్‌కు 2.5మీటర్ల వెడల్పు, లోతుతో తవ్వుతున్నామని హెచ్ఎండీఏ పేర్కొంది.

బొల్లార్డ్స్‌తో ఇబ్బందులు

- అవసరం లేకున్నా ఏర్పాటు చేశారంటున్న వాహనదారులు
- ప్రమాదాలు జరుగుతున్నందునే అంటున్న ట్రాఫిక్ అధికారులు

హైటెక్ సిటీ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): అపార్టుమెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ పేరుతో రోడ్డుకు అడ్డంగా బొల్లార్డ్స్ అమర్చారు. నిత్యం వేలాది వాహనాలు వెళ్లే రోడ్డులో అడ్డంగా బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నేషనల్ ఇన్వెస్టిగేటింగ్ ఏజన్సీ (ఎన్ఐఏ) కార్యాలయం నుంచి పర్వత్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో విష్ణు విస్టారా అనే అపార్టుమెంట్ ఉంది. అందులో నివసించే వారి సౌకర్యార్థం యూటర్న్ తీసుకునేందుకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పర్వత్‌నగర్ సిగ్నల్ నుంచి ఎన్ఐఏ వైపు వెళ్లే మార్గంలోనూ వీటిని ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.


విష్ణు విస్టారా అపార్టుమెంట్ వద్ద ఏర్పాటు చేసిన బొల్లార్డ్స్

అవసరం లేకున్నా..

అవసరం లేకున్నా ఇరు వైపులా బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంతో వలన రోడ్డు కుంచించుకుపోయింది. దీంతో సాయంత్రం వేళ వాహనదారులు ఆ మార్గంలో వెళ్లాలంటే సాహసమేనని పలువురు అంటున్నారు. అవసరానికి మించి బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడంపై వాహనదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. బొల్లార్డ్స్ తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. అయితే అపార్టుమెంట్‌లో నివసించే శ్రీధర్ మాట్లాడుతూ.. తాము అడిగితే ట్రాఫిక్ పోలీసులు బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారన్నారు. ఈ మార్గంలో వాహనదారులు అతివేగంగా రావడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయన్నారు. వాహనదారులకు సైతం ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిశీలించిన తర్వాతే ఏర్పాటు చేశాం

విష్ణు విస్టారా అపార్టుమెంట్ వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకే స్టాపర్స్ ఏర్పాటు చేశాం. అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అపార్టుమెంట్ వాసులు జాయింట్ సీపీని కలిశారు. ఆయన పరిశీలించిన తర్వాతే వాటిని ఏర్పాటు చేశాం.ప్రస్తుతం ఎక్కడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం లేదు.

- సత్యనారాయణగౌడ్, మాదాపూర్ ట్రాఫిక్ సీఐ

తులసీనగర్‌లో కార్పొరేటర్ పర్యటన


మురుగు నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, అధికారులు

హైదర్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): తులసీనగర్‌లో మ్యాన్‌హోల్స్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి సంబంధించిన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలి అనే కథనానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ స్పందించారు. మంగళవారం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీలు పొంగి మురుగుతో పాటు మట్టి కూడా రోడ్లపైకి వస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నాం

హైదర్‌నగర్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): ఎక్కడ ఏ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ పార్కు, జలవాయు విహార్ కాలనీ సరిహద్దు గోడ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు మరోసారి కూలిపోవడంతో మంగళవారం ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గోడ పునర్నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

రాయదుర్గం, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి వంటి వసతులు కల్పిస్తున్నామన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ కాలనీ, లక్ష్మీ విహార్ ఫేజ్-1, నల్లగండ్ల హుడాకాలనీ డైమండ్ హిల్స్ టీఎన్‌జీఓ కాలనీ, నానక్‌రాంగూడ, రాయదుర్గంలో అర్బన్‌స్కై నుంచి నాలా వరకు ఖాజాగూడ కాలనీలో రూ.5.42 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, వరద నీటి కాల్వ పనులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. నియోజవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి రూ.1,650 కోట్లు మంజూరు చేశారని, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ లైబ్రేరియన్స్ డే

రాయదుర్గం, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ లైబ్రేరియన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వింగ్స్ ఆఫ్ వండర్ స్కూల్ విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైబ్రరీలోని పుస్తకాలను విద్యార్థులు చదివారు. కథలు, నవలలు, వివిధ రకాల పుస్తకాలను శ్రద్ధగా చదివారు. కార్యక్రమంలో లైబ్రరీ ఇన్‌చార్జి అనిల్, విజయ్‌కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మియాపూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం తమ జన్మహక్కు అని దేశం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని శేరిలింగంపల్లి మండల కార్యదర్శి ధర్మతేజ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కొత్తగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల మేలు కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మయూరినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మియాపూర్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మయూరినగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కొత్తగా ఎన్నికైన మయూరినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి మంగళవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సత్కరించిన ఎమ్మెల్యే గాంధీ కాలనీ అభివృద్ధికి సహకారం ఉంటుందన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు కలిదిండి వెంకట రామరాజు, ఉపాధ్యక్షురాలు రాధాదేవి, ఉపాధ్యక్షుడు హరికృష్ణ, జనరల్ సెక్రటరీ కిషోర్ కుమార్ తదితరులు ఉన్నారు.







క్యాంపెయిన్‌ను ప్రారంభించిన ప్రొఫెసర్ సంజయ్‌శర్మ, చిత్రంలో వర్సిటీ ఉన్నతాధికారులు, విద్యార్థులు

హెచ్‌సీయూలో 'హర్ ఘర్ తిరంగా' ఊరేగింపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్‌సీయూ విద్యార్థులు, ఆచార్యులు మంగళవారం జాతీయ జెండాలను చేతబూని వర్సిటీ ప్రాంగణమంతటా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ బీజేరావు మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమం ఈనెల 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. జాతీయ జెండాను ఎగురవేసి, అధికారిక వెబ్‌సైట్ 'హర్ ఘర్ తిరంగా'లో వారి సెల్ఫీలను అప్‌లోడ్ చేసి ఈ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని విద్యార్థులు, ఆచార్యులకు సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సంజయ్ శర్మ, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో వైద్యులతో కిమ్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు

తుల్సా..ప్రో ప్రక్రియతో ఆధునిక చికిత్స

● ప్రొస్టేట్ క్యాన్సర్, ప్రొస్టేట్ పెరుగుదలకు చెక్

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రొస్టేట్ క్యాన్సర్, ప్రొస్టేట్ పెరుగుదల సమస్యలకు టాన్స్ యూరేథ్రల్ అల్ట్రాసౌండ్ అబ్లేషన్ ప్రొస్టేట్ (తుల్సా.ప్రో) వంటి అత్యాధునిక పద్ధతితో చెక్ పెట్టవచ్చని కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు, యూరాలజిస్ట్, యూరో-ఆంకాలజిస్ట్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ లిఖితేశ్వర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ వై.ఎం.ప్రశాంత్‌లతో కలిసి ఆయన వివరించారు. ఇది విప్లవాత్మకమైన ఎంఆర్‌ఐ మార్గదర్శకత్వం కలిగిన అల్ట్రాసౌండ్ ఆధారిత చికిత్స విధానమన్నారు. ఈ చికిత్స ద్వారా కోతలు, కుట్లు ఉండవన్నారు. భారతదేశంలోనే కాకుండా ఆగ్నేయాసియాలో ఇదే మొట్టమొదటిగా నిలిచిందన్నారు. తుల్సా.ప్రో ముఖ్యంగా వృద్ధ రోగులకు, మధుమేహం లేదా రక్తపోటు ఉన్నవారికి, శస్త్రచికిత్స ప్రమాదం ఎక్కువగా ఉండే వారికి అత్యంత అనుకూలమైన చికిత్స అని అన్నారు. డాక్టర్ శ్రీకాంత్ మున్నా, డాక్టర్ కేవీఆర్ ప్రసాద్, డాక్టర్ నీల్ నరేంద్ర త్రివేది హాజరయ్యారు.

పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్‌కు ప్రమాదమేమీ లేదు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణం కోసం పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే కింది భాగంలో తవ్వకాలు జరుగుతున్నాయని, ఈ తవ్వకాలతో పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్‌కు ప్రమాదమేమీ లేదని హెచ్‌ఎండీఏ తన 'ఎక్స్' ఖాతాలో మంగళవారం రాత్రి ప్రకటించింది. స్కైవాక్ నిర్మాణం కోసం పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వేలోని 13, 14 నంబర్ల పిల్లర్ల మధ్య సోమవారం రాత్రి నుంచి తవ్వకాలు జరుగుతున్నాయి. పిల్లర్ల వద్ద లోతుగా తవ్వడంతో ఫ్లైఓవర్‌కు ప్రమాదముందంటూ సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంజనీర్ల పర్యవేక్షణలోనే పిల్లర్‌కు 2.5మీటర్ల వెడల్పు, లోతుతో తవ్వుతున్నామని హెచ్‌ఎండీఏ పేర్కొంది.



7వ వార్డులో..



నిజాంపేట ప్రధాన రోడ్డులో గుంత



నిజాంపేట పాత గ్రామం రోడ్డులో గుంతలు

రోడ్లపై గుంతలు

● వాహనదారులు, ప్రజల ఇబ్బంది

నిజాంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంపేట గ్రామంలో గల్లీ రోడ్లతో పాటు ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిజాంపేట ప్రధాన రహదారితో పాటు గ్రామంలోని రెడ్డి అవెన్యూ కాలనీ, 7వ డివిజన్‌లో గుంతల రహదారులతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.



రెడ్డి అవెన్యూ కాలనీలో రోడ్డు దుస్థితి

ఒకే వాహనంపై నలుగురు మైనర్ల ప్రయాణం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కొందరు పెడచెవిన పెడుతున్నారు. చింతల్ ప్రాంతంలో మంగళవారం స్కూటీపై నలుగురు మైనర్లు చక్కర్లు కొడుతూ వేగంగా వెళ్తుండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.



యాంటీ ర్యాగింగ్ డే వారోత్సవాల్లో భాగంగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ డెంటల్ కాలేజీలో విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న అధికారులు
- జీడిమెట్ల, ఆంధ్రజ్యోతి



శ్రీరాంనగర్-బిలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి మంగళవారం పర్యటించారు. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని పరిశీలించారు. కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. - గాజుల రామారం, ఆంధ్రజ్యోతి

'మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం'

షాపూర్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం అని యూఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం.. యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం' అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజుల్లో విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా నాయకులు కృషి, రవి, సంతు, కిరణ్ పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సీతారాం ఏచూరికి నివాళి

షాపూర్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పేదలు, కార్మికులు, మైనార్టీల హక్కుల కోసం సీపీఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి పోరాడారని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా షాపూర్‌నగర్ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవదానం, కరుణాకర్, కె. శ్రీనివాస్, కనకయ్య, ఖలీల్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గాలి దుమారం.. కూలిన తాత్కాలిక బస్ షెల్టర్



కొంపల్లిలో కూలిన తాత్కాలిక బస్ షెల్టర్

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ షెల్టర్ కూలిపోయింది. సుచిత్రా నుంచి కండ్లకోయ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో బస్ షెల్టర్లను తొలగించారు. వాటి స్థానంలో ప్రయాణికుల సౌకర్యార్థం కొంపల్లిలో ప్రజయ్ అపార్ట్‌మెంట్ ఎదుట తాత్కాలిక బస్ షెల్టర్ ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి గాలి దుమారానికి బస్ షెల్టర్ కూలిపోయింది.

సమస్యల పరిష్కారానికి కృషి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడం తన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీశైలంగౌడ్ కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీ పత్రాలు అందజేత

నిజాంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. బాధితులు విజేందర్, మహ్మద్ ఇలియాస్, హాస్మిన్ సుల్తానా, రామకృష్ణకు ఎల్‌వోసీ పత్రాలను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కొంపల్లి పట్టణ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్, నాయకులు ఎం. రెడ్డి, సంజీవరెడ్డి, గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.